


ఆత్మహత్య !

నిరాశ నిస్పృహాలతో నిండిపోయిన శ్రీపతికి మెరుపులా ఆ ఆలోచన వచ్చింది. జీవన పోరాటంలో ఓటమి ... బాధల నుంచి విముక్తికి బహు సులభమార్గం.

ఆత్మహత్య చేసుకోనే మార్గం చూడమని 'ఇన్ స్టింక్ట్' అతడిని వొత్తిడి చేసిందో క్షణం.

అంతలోనే వివేచన అడ్డంపడింది. ఆలోచన దారి మళ్ళింది.

విద్య, బుద్ధి, ఆరోగ్యం, యువ్వనం అన్నీ వుండి ఏమీ సాధించలేక పోయాడు తను. పేరులో తప్ప ఐశ్వర్యంలేని 'శ్రీపతి' తను.

తన తోటివాళ్లంతా జీవితంలో స్థిరపడి పోయారు. ఆర్జిస్తున్నారు. అనుభవిస్తున్నారు. కానీ తాను ... !

వున్నవి కోల్పోయాడు. వొంటరిగా మిగిలేడు.

'ఒరేయ్ శ్రీ, ధర్మాధర్మాల విచికిత్స చేస్తూ కూర్చుంటే కాలం ఆగదురా. జీవితాన్ని నష్టపోతావ్. ముందు చేతికి అందినదాన్ని సొంతం చేసుకో. ఆ తర్వాత తీరిగ్గ మంచి చెడ్డలు ఆలోచించుకో. అలాగవుతే బాగుపడతావ్ నువ్వు.'

శ్రీపతిలో బలహీనత వివేచన. ప్రతి పనిని చేసేముందు ధర్మాధర్మ విచక్షణతో పరిశీలించటం. అది తనబలం అనుకొన్నాడే కానీ శ్రీపతి దాన్ని బలహీనంగా భావించ లేదనడుడు.

ఫలితంగా జీవితంలో వెనకబడ్డాడు.

చదువులో ర్యాంక్స్ పొందలేకపోయాడు. అర్హతవుండీ రిజర్వేషన్లద్వారా ఉద్యోగం పొందటానికి నిరాకరించాడు. రిజర్వేషన్ల కోటాలో కాకుండా జనరల్ పూల్ లో ఉద్యోగం పొందటానికి కావల్సిన 'యితర అర్హతలు' లేకపోవటంతో ఆశించిన వుద్యోగాలు రాలేదు. వచ్చిన వుద్యోగంతో కోసం తృప్తిపడదామంటె అక్కడా అటం కాలే. అవినీతినిచూస్తూ వూరుకొనే తత్వం కాదు. అయితే అది అంతర్జాతీయమైన ఫినమినన్. శ్రీపతిలాంటి అర్భకుడు పోరాడితే తలవంచునా! తిరగబడ్డ వాడి తల తీసిందాకా నిద్రపోలేదు.

రాజకీయాలు . . . కుళ్లు !
సాంఘిక సేవ . . . మోసం !
విప్లవ పోరాటం . . . భూటకం !
మత ప్రచారం . . . ధనవ్యామోహం!

అన్ని చెడు అనుభవాలు చవిచూచాడు. ఎటుచూచినా కల్తీ . . . కల్తీ మనుష్యులు . . . కల్తీ సంస్థలు . . . కల్తీ నినాదాలు . . . కల్తీ పోరాటాలు . . . ఛీ ఛీ . . .

కానీ యింతపెద్ద ప్రపంచంలో అన్నిటా అవినీతే, అంతా కల్తీయే అనుకోటానికి అతనికి నమస్కరించలేదు. అది మానసిక రుగ్మతకు నిదర్శనమేమో !

ఎక్కడో మంచితనం, స్వచ్ఛత, నీతి నిజాయితీలు వుండేవుండాలి.

కల్తీ సరుకుకున్న ఘుమ ఘుమలు, తళ తళలు అసలుసిసలు సరుక్కు వుండక పోవచ్చు.

అయితే ఆ అసలుసిసలు సరుకు ఎక్కడ దొరుకుతుంది ? దాన్ని కనుగొనటం ఎలా ? అందులో తనూ కల్సిపోవటం ఎలా ?

అన్వేషణ . . . అన్వేషణ . . .

వ్యక్తులుగా మంచివారు ఎందరో తటస్థ పడ్డారు. కానీ వారు మూగవారు గుంపులో కల్సిపోయే తత్వాన్ని జీర్ణించుకొన్నారు వుదాసీనత వారు వూపిరి. వారిని జాగృతం చేయటం ఎలా ?

ప్రయత్నించాడు. పిచ్చివాడు, అసమర్థుడు అన్న బిరుదులు పొందాడు.

నిరాశ, నిర్వేదం . . .

ఆ స్థితిలోనే ఆత్మహత్య ఐడియా వచ్చింది.

జీవన్మృతుడుగా బ్రతికేకన్నా మరణమే మేలుకదా !

కానీ మరణించేముందు . . . ముందు . . . వొక్క మంచి పనిచేసి మరణిస్తే !

మంచి పని! అవును. మంచి పనే!

సహజ ధర్మాలని కొందరు కల్తీ చేస్తున్నారు. ఆ కల్తీ నిర్మూలనం చేయటం తనవల్ల కాకపోవచ్చు.

కానీ వ్యక్తిగతంగా మనుషుల్లో యింకా చాలామంది మంచివారున్నారు గదా ! వారిలో వొక్కరికి . . . ఆపన్నుడైన దొక్క-వ్యక్తికి . . . వూని ఏదన్నా మేలు చేయ గలిగితే తన జన్మకు సార్థక్యత ఏర్పడుతుంది కదా !

23.5.84

ఊా ఆలోచన శ్రీతికి నచ్చింది.

ఆత్మహత్య ఆలోచనను అదుక్కొ తొక్కాడు.

మంచిపనిని వొక్కదాన్ని చేయటం కోసం అన్వేషణ ఆరంభమయింది.

పొట్లం విప్పి చిన్న రొట్టె పైకి తీసేడు శ్రీపతి.

తినటంకోసమే బ్రతికే మనుష్యులకవుతే ఆ రొట్టె కోపంతో కిందికిరాదు. కానీ శ్రీపతి ధ్యేయం మంచిపనిచేసే అవకాశం లభించేవరకు బ్రతికివుండడం. బ్రతకటానికి రోజు కామాత్రం ఆహారం చాలు. తనవద్ద మిగిలివున్న డబ్బును ఎంత జాగ్రత్తగా ఖర్చుపెట్టే అంత మంచిదికదా!

పొట్లం కాగితాన్ని పారవేయబోతూ అలా వొక్కసారి చూచాడు. చిన్న కాగితాన్నయినా పారవేసేముందు అలా చూడటం అతనికి అలవాటు.

ఇంగ్లీష్ న్యూస్ పేపరులో వో చిన్న భాగం అది. ఏరోజు పత్రికా తెల్సుకొనే అవకాశం లేదు. అందులో వో లేఖపైన అతనిదృష్టి పడింది.

'ఇంజనీరింగ్ చదువుతున్న నా కుమారునికి కిడ్నీవ్యాధి సంక్రమించింది. ఆపరేషన్ చేసి కొత్త మూత్రపిండాలను అమరిక్తేనే కానీ బ్రతుకడని డాక్టర్లు చెప్పారు. అది ఖరీదైన వైద్యం. నేను భర్తవిహీనను. నా భర్త చాలా సంవత్సరాల క్రితం వో ప్రమాదంలో మరణించాడు. కొడుకే నాకు సర్వస్వం. అతని ప్రాణం రక్షించుకోవాలన్న నా ప్రయత్నానికి పాఠకుల తోడ్పాటును అర్థిస్తున్నాను. నా బిడ్డ ఆపరేషన్ ఖర్చులనిమిత్తం ఉదారులైన పాఠకులను విరివిగా విరాళాలు పంప ప్రార్థిస్తున్నాను. మీ విరాళాలను పంపవల్సిన చిరునామా . . .

ఇట్లు
మృదులాదేవి.

రొట్టెను తినడం మర్చిపోయి శ్రీపతి ఈ లేఖను మళ్లీ మళ్లీ చదువుతూ వుండిపోయాడు.

నలభై సంవత్సరాల మృదులాదేవి . . . ఇంజనీరింగ్ చదివే తన కొడుకు ప్రాణం కోసం వొంటరిగా పోరాడుతూ . . . నిస్సహాయంగా కన్నీరుకారుస్తూ . . . కళ్ళముందు కన్పించింది.

అప్పుడెప్పుడో చూచిన కిడ్నీబొమ్మ . . . కిడ్నీ పనిచేసే తీరుతెన్నులు . . . అతని మనోదర్పణంలో మెదిలేయి.




ప్రతి మని[illegible] శరీరంలో రెండు మూత్రపిండాలు ఉ[illegible]యి. శరీరానికి పనికిరాని, హానికలిగించే మలిన పదార్థాలను రక్తంనుంచి వడబోసి శరీరంలోని రసాయనిక ద్రవ్యాల తులనాత్మకతను కాపాడటం కిడ్నీలయొక్క ముఖ్యధర్మం.

కిడ్నీలోకి ప్రవేశించేరక్తం గ్లోమేద్యులర్ శిఖలోకి వెడుతుంది. రక్తంలోని నీరులాంటి పదార్థాలు యిక్కడ ఎండిపోతాయి. ఆ తర్వాత రక్తం నెఫ్రాన్‌లలోకి ప్రవేశిస్తుంది ఒక్కో మూత్రపిండంలో సన్నని దారం పోగుల్లాంటి నెఫ్రాన్ గొట్టాలు షుమారు పదిలక్షలవరకుంటాయి. నెఫ్రాన్‌లు ఫిల్టర్ బెడ్స్‌లా పనిచేస్తాయి. గ్లోమేర్యులర్ శిఖనుంచి 'కలెక్టింగ్ డక్' వరకు యీ గొట్టాలువుంటాయి. నెఫ్రాన్‌లో వడబోత చేయబడ్డ రక్తం నాళాలద్వారా కిడ్నీకేంద్రానికివెళ్లి తిరిగి వెనక్కివెళ్తుంది. శరీరానిం అవసరమైన నీటిని, చక్కెరలాంటి ధాతువుల్ని నెఫ్రాన్‌మార్గంలోనే రక్తం తిరిగిపొందుతుంది. శరీరానికి పనికిరాని 'యూరియా'ను నెఫ్రాన్‌నుంచి కలెక్టింగ్ డెన్ స్వీకరించి 'యురెటర్' ద్వారా మూత్రసంచీలోకి పంపిస్తుంది. మూత్రపిండాలు యీ ధర్మాన్ని నిర్వర్తించలేనప్పుడు 'రీనల్ ఫెయల్యూర్' అనబడే పరిస్థితి ఏర్పడుతుంది.

'గ్లోమెసర్యూలో నెఫ్రైటిస్' అనే ప్రమాదకరమైన వ్యాధి . . . పెరిటోనియల్ డయాలిసిస్ పద్ధతులు . . . హిమో డయాలిసిస్ పద్ధతులు . . . కృత్రిమ మూత్రపిండాలను అమర్చుట . . . ధనవంతుల జబ్బు . . . ఓహ్ . . .

మృదులాదేవి కొడుక్కు వచ్చిన జబ్బు ప్రమాదకరమైనదే అయివుండాలి. మూత్రపిండాలు రెండూ చెడిపోలేదుకదా!

తను ధనసహాయము చెయ్యలేడు — మృదులాదేవి దేనిని అభ్యర్థించినట్లు!

కానీ తనకి రెండు మూత్రపిండాలున్నాయి. వాటివిలువ . . .

కృత్రిమ మూత్రపిండంగా పిలువబడే హిమోడయాలసిస్ మేషిన్ వెలకొన్నిలక్షల్లో వుంటుంది. మరి సహజసిద్ధమైన రెండు మూత్రపిండాల విలువెంత!

తనకి ఆ మూత్రపిండాల విలువ శూన్యం. కానీ ఆ యువకుడికి . . . అతడిమీద ఆధారపడి బతుకుతున్న తల్లికి వుపయోగపడితే తన రెండు మూత్రపిండాలు కొన్ని లక్షల విలువ!

అతను వెంటనే మృదులాదేవి చిరునామాకు ప్రయాణమయ్యాడు.

. . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . .


పొరుగు రాష్ట్రంలోవున్న ఆ నగరానికి చేరుకొనేసరికి అతినివద్దనున్న ధనం పూర్తిగా అయిపోయింది. అంటే యికపైన తను బ్రతుకదల్చుకొన్నా బ్రతకడానికి మార్గం లేదు అన్నమాట!

అయిన తను యింక ఎందుకు బ్రతుకాలి!

తనకోరిక తీరబోతోంది. జన్మ ఎత్తినందుకు వో మంచిపని చేయబోతున్నాడు. ఆపదలో వున్న వో మాతృమూర్తికి నుపయోగపడటం కన్నా పరమార్థమేముంది!

కానీ మృదులాదేవి కుమారుడు యింకా బ్రతికేవున్నాడా? బ్రతికివుంటే జబ్బు పూర్తిగా నయమయిందేమో! అసలు

23.5.84




పత్రికలోని ఆ లేఖ ఎప్పటిదో?

శ్రీపతి చిరునామాను వెతుక్కొంటూ కడకెలాగో చేరుకొన్నాడు.

అదుగో... అదే మృదులాదేవిగారి ఇల్లు అయివుండాలి.

ఆ భావనామాత్రంగానే అతని తను వంతా వో వింత గర్వంతో పులకించింది. త్యాగభావనలోనూ యింతమత్తు వుందా!

ఆ మత్తునుంచి అతను బయటపడేసరికి అతను ఆ యింటిముందు వున్నాడు. కానీ యేమిటి?

ఆ యింటిముందు జనం ...

కొంపతీసి మృదులాదేవి కుమారుడు...

ఓ గాడ్! పుత్రశోకాన్నుంచి ఆ తల్లిని రక్షించు భగవంతుడా!

అతను ఆత్రంగా జనంలోకి జొర బడ్డాడు. జనం ఏదోమాట్లాడుకొంటున్నారు కానీ ఆ భాష శ్రీపతికి అర్థం కాలేదు. కానీ 'మృదులాదేవి' 'కిడ్నీ'లాంటి పదాలు వాళ్ళమాటల్లో దొర్లటంవల్ల తను ఖచ్చితమైన చిరునామాకే వచ్చినట్లు ఖాయంచేసుకొన్నాడు.

గుంపును తోసుకొని లోపలికి వెళ్లాడు'

పోలీసులు!

అతని కాళ్లు ఆగిపోయాయి!

కొంపతీసి కొడుకు మరణించి ఉన్న శోకాన్ని తట్టుకోలేక మృదులాదేవి ఆత్మహత్య చేసుకోలేదుకదా!

అతను ఆత్రంగా ముందుకు వెళ్లబోయాడు. పోలీసులేవతో అడ్డగించాడు

'నేను మృదులాదేవి కుమారుడికి నా మూత్రపిండాలను దానం చేయటానికి వచ్చాను. నన్ను లోపలికి వెళ్లనివ్వండి' అతను తెలుగులో అరిచాడు.

పోలీసుకు అతని భాష అర్థంకాలేదు. ఏదో అంటూ వెనక్కి నెట్టేడు. శ్రీపతి గుంపులోకి వెళ్లిపడ్డాడు. అక్కడ రాయి వున్నట్లుంది, దానికి తలకొట్టుకొని చిట్లింది. రక్తం ... లేవబోయాడు. కానీ తల తిరుగుతోంది. వుంటనే లేవలేకపోయాడు.

యీలోగ 'మృదుల ... మృదుల' అన్న శబ్దాలు విన్పించాయి అతనికి.

గుంపు ముందుకు తోసుకోటం గుర్తించాడతను.

శక్తినంతాకూడ తీసుకొని లేవబోయాడు.

'అమ్మా ...' బాధతో గింజుకొంటూనే అతడు లేచాడు.

మృదులాదేవి ... అవును. ఆమే మృదులాదేవి అయి వుండాలి. కానీ చేతులకి ... ఆ బేడీలేమిటి! ముందు, వెనక ప్రక్కన ఆ పోలీసు ఆఫీసర్లు ...

అతను ఆత్రంగా ముందుకు వెళ్లబోయాడు మళ్లీ ...

కళ్లముందు చీకటి తెరలు ...

ఎవరో తనని క్రింద పడకుండా పట్టుకొన్నట్లు ... కారులో పడుకోబెట్టినట్లు ... కల మాత్రంగా అతనికి తెల్సు.

కారు కదిలింది. అతనికి పూర్తిగా స్పృహ తప్పిపోయింది.

తిరిగి స్పృహ వచ్చేసరికి తనో ప్రయివేట్ నర్సింగ్ హోమ్‌లో వున్నట్లు గ్రహించాడతను. అక్కడివారు మాట్లాడే భాషనుబట్టి తానింక పొరుగురాష్ట్రంలోనే వున్నట్లు గుర్తించాడు.

'భగవంతుడు కృపామయుడు డాక్టర్ గారూ మీ కృషి ఫలించింది'.

శ్రీపతి ఆ ధ్వని వచ్చినవైపు తలను తిప్పబోయాడు.

'నువ్వు కదలకు బాబు నేనే నీవద్దకు వస్తున్నాగా!'

దబ్బపండు చాయ... నెరసిన జుట్టు... ధవళవస్త్రాలు... మొహాన ఎర్రని కుంకుమ బొట్టు. ఆ వ్యక్తి మొహం ఏదో దివ్యతేజస్సుతో వెలిగిపోతోంది. ఆయన్ని చూడగానే నమస్కరించాలనిపించింది తనకి.

'చిరంజీవి కోలుకొన్నావు. సంతోషం నాయనా. మృదులాదేవి కుమారుడిని రక్షించటానికి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చావన్నమాట నువ్వు! ప్రశాంతంగా అడిగాడాయన—అతని ప్రక్కన కూర్చుని తల నిమురుతూ.

'అవును బాబుగారూ...' తన కథంతా వివరించి చెప్పాడతను.

అంతావిని ఆయన అమృతతుల్యమైన చిరునవ్వు నవ్వారు.

'యీనాటి రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, ధార్మిక వాతావరణం, నీలాంటి ఉత్తమ ధర్మాలుగల యువతీ యువకులలోకూడా నిరాశ నిస్పృహలు పెంచేదిగానే వున్నమాట నిజమే. అది యీ పుణ్యభూమి చేసుకొన్న దురదృష్టం. ఎంతో నైరాశ్యస్థితిలో వుండికూడా వొక్క మంచిపనిచేసి మరణిద్దామన్న నీ దీక్ష పట్టుదలను నేను మనసారా అభినందిస్తున్నాను. కానీ నాయనా నువ్వు అక్కడా మోసపోయావని చెప్పటానికి విచారిస్తున్నాను.'

'అంటే ...!'

'ఎంతో మంచిమనసుతో నీకెంతో విలువైన మూత్రపిండాలనుసైతం దానం చేద్దామనుకొన్న ఆ వ్యక్తులకు అసలు మూత్రపిండాలు అక్కర్లేదు. అందుకు వైద్య అవసరమూ లేదు. అసలు మృదులాదేవికి కుమారుడు లేడు. తెలియక నువ్వు అపాత్రులకు దానంచేయ వచ్చావు.'

'కానీ ... యీ పేపర్లో ... యీ లేఖ ...'

'దక్షిణాంశల నిష్పత్తి అధికంగావున్న మనుష్యులు నాయనా వాళ్లు. మోసం వారి వృత్తి. కిడ్నీజబ్బు మిషతో పెద్దమొత్తంలో డబ్బుసంపాదించిన మృదులాదేవి ఆ కోవకు చెందిన మనిషే. ఆమెచేసిన వో చిన్న పొరపాటువల్ల తీగతోపాటు డొంకా కదిలింది. నువ్వువచ్చే సమయానికే ఆమె

23.5.84

మోసం బయటపడటం చిత్రం కదూ!'

'ఓ యి భగవంతుడా! యిక నా దేశాన్ని నువ్వే రక్షించాలి' అసమానంగా అరిచాడు శ్రీపతి. శ్రీపతి భుజాన్ని ప్రేమగా పట్టుకొని ప్రసన్నంగా అతని కళ్లలోకి చూచాడాయన.

'వందలు వేలు విరాళం యిచ్చినవాళ్లే మోసపోయామని మండిపడ్డారు. ప్రాణాన్ని త్యాగంచేయటానికి సిద్ధపడి వచ్చావు. నీ మనోస్థితిని నేనర్థం చేసుకోగలను. కానీ నాయనా విరాళాలుగా ధనం పంపిన ఉదారులకన్న, మహోన్నత త్యాగానికి సిద్ధపడ్డ నీకన్నకూడా యీకథలో నష్టపోయిన వ్యక్తులు వేరేవున్నారు. వారెవరో చెప్పగలవా?

నివ్వెరపోయాడు శ్రీపతి! మెల్లగా తల అడ్డంగా వూపేడు.

'రేపు నిజంగా అలాంటి ఆపదలో ఎవరున్నావుంటారనుకో. వారు మృదులాదేవిలా అభ్యర్థిస్తే జనం సాయం చేస్తారంటావా! చేయరు. ఎందుకంటే మృదులాదేవి పాడీనదే వారికి మార్గదర్శకం అవుతుంది. యింకా కొంచెంలోతుగా ఆలోచిస్తే అలాంటివ్యక్తులు పొందబోయే నష్టంకన్నా కూడా సమాజం పొందిన నష్టం యింకా తీవ్రమైనది మంచి చెడుల మధ్య భేదం గుర్తించలేని స్థితి... పొరుగువాడికి సాయం చేయటంపట్ల విముఖత్వాన్ని పెంచుకున్న స్థితి... యిది ఏ సమాజానికైనా ఆరోగ్యమా? ఏదో సమాజాన్ని వుద్ధరిస్తామని కబుర్లే కాని, యీస్థితికి వ్యతిరేకంగా తిరగబడి పోరాడాలన్న తపన యువకుల్లో కలగదేం? నీలాంటి యువకులకు, మరణం పరిష్కారం కాకూడదు నాయనా. భగవంతుడు దేశాన్ని రక్షిస్తాడనుకోటం మానసిక ధైర్యానికి ఆలంబనకావాలి కాని, పలాయనానికి మిషన్ కారాదు. యివాళ సమాజంనుంచి వ్యక్తికి, వ్యక్తినుండి సమాజానికి అంటుజాడ్యంలా పాకుతున్న అనేక రుగ్మతలకు వ్యతిరేకంగా ధర్మయుద్ధం చేయాల్సిన అవసరంవుంది.'

'నిజమే సార్. కానీ అలాంటి పని వ్యక్తులవల్ల అవుతుందా! కల్తీ కల్మషంతా! సూస్థలే కనబడులేదు నాకు.'

'కనబడవు నాయనా. ఎందుకంటే అలాంటి సంస్థలకు భేషజాలు అక్కర్లేదు. ప్రచారాన్ని యిష్టపడవు. సేవ్వారి పరకు లక్ష్యం... అలాంటి సంస్థలను—ధార్మిక—సంస్థలను—మనమే వెదకి పట్టుకోవాలి.'

'యింతకీ మీరెవరో తెలుసుకోన్నే లేదు నేను.'

'నేనెవరిని!' అని అనుక్షణం ప్రశ్నించుకొనే వో సాధారణ మనిషిని. నువ్వు కనబడలేదన్నటువంటి వో సంస్థలో సభ్యుడిని. నిజానికి ఆ సంస్థవల్లే మృదులాదేవి బండారం బయటపడింది నాయనా.'

'నిజంగానా! మీరు... మీరు...' వుత్సాహంతో శ్రీపతి కంఠం మూగబోయింది కాసేపు. అందులోనే అతని మొహం మ్లానమయింది..

'యిప్పుడు నాకు బ్రతుకుకు లక్ష్యం కన్పిస్తున్నది. బ్రతకాలన్న కోరిక ఊదయిస్తున్నది. కానీ లాభం ఏమిటి! నేను మృత్యు గహ్వరంలో ఉన్నానని నాకు తెల్సు.'

'అయినా నువ్వు బ్రతికేతీరుతావు నాయనా. నీలాంటివారిని బ్రతికించుకోడం యీదేశానికే అవసరం.'

'శ్రీపతి కళ్లు ఆశతో, ఆనందంతో, ఏతో పట్టుదలతో తీక్ష్ణంగా జ్వలించసాగేయి. ✱





A PRODUCT OF ap ajanta pharma pvt. ltd. Worli, Bombay-400025.

INNOVATION/AP/TEL/09-A